ANTI CORRUPTION CHANNEL నిజం

# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

నిజం న్యూస్ ఛానల్లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. 9848581888

నిజం News Voice of Truth

సూర్యాపేట | మంగళవారం | 09-09-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 4 | సంచిక : 175 | పేజీలు : 4 | వెల : రూ. 1/-

## ఈ నెల 21 నుంచి దసరా సెలవులు

- అక్టోబర్ 3 వరకు కొనసాగనున్న సెలవులు
- జూనియర్ కళాశాలలకు సెప్టెంబర్ 28 నుంచి సెలవులు
- అక్టోబర్ 5తో ముగియనున్న కళాశాలల సెలవులు



హైదరాబాద్, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల కోసం రాష్ట్ర విద్యా శాఖ దసరా పండగ సెలవులను అధికారికంగా ప్రకటించింది. పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలకు వేర్వేరు తేదీల్లో సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 21వ తేదీ నుంచి దసరా సెలవులు ప్రారంభమవుతాయి. ఈ సెలవులు అక్టోబర్ 3వ తేదీ వరకు కొనసాగుతాయి. విద్యార్థులకు దాదాపు 13 రోజుల పాటు పండగ సెలవులు లభించనున్నాయి. జూనియర్ కళాశాలలకు ఈ నెల 28వ తేదీ నుంచి సెలవులు ఇవ్వనున్నట్లు విద్యా శాఖ తెలిపింది. ఈ సెలవులు అక్టోబర్ 5వ తేదీతో ముగుస్తాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి కళాశాలలు తిరిగి ప్రారంభమవుతాయని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## యూరియా కొరత లేదు

అమరావతి, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, కేవలం రైతులను భయాందోళనలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని ఆయన మండిపడ్డారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే వైసీపీ ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. యూరియా కొరత లేదు.. లెక్కలు ఇవిగో! యూరియా విషయంలో వాస్తవాలను వక్రీకరించి, లేని కొరతను సృష్టిస్తున్నారని పార్థసారథి ఆరోపించారు. తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు.

## మూసీ ప్రక్షాళనతో హైదరాబాద్

# తాగునీటి సమస్య పరిష్కారం

- ఉస్మాన్ సాగర్ వద్ద గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన
- నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి
- సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకు వెళతామని వ్యాఖ్య



హైదరాబాద్, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి సమస్య పరిష్కారమవడంతో పాటు, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య కూడా తీరుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా ఉస్మాన్ సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకాన్ని తీసుకువచ్చామని తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారని ఆయన గుర్తుచేశారు. తాగునీటి సమస్యల పరిష్కారం కోసం పీజేఆర్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన స్మరించుకున్నారు. రూ. 7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. సమస్యలు ఎదురైనా సమన్వయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ పథకాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ముఖ్యమంత్రిని కలుస్తానని తెలిపారు

## "కూలేశ్వరం" నీళ్లతోనే హైదరాబాద్

# దాహం తీరుస్తారా?

- అసెంబ్లీ సాక్షిగా అక్బరుద్దీన్ ఒవైసీ మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు
- కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు
- కాళేశ్వరంపై కాంగ్రెస్‌ను నిలదీసిన కేటీఆర్.. ఒవైసీ వ్యాఖ్యల ప్రస్తావన
- కాళేశ్వరంపై రేవంత్ ప్రభుత్వానిది రెండు నాల్కల ధోరణి అన్న కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మజ్లిస్ నేత అక్బరుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు.



కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరాకు కూడా నీరు అందలేదని కాంగ్రెస్ నేతలు పదేపదే ఆరోపిస్తుండగా, ప్రభుత్వం విడుదల చేసిన పుస్తకంలోనే 20 లక్షల ఎకరాలకు నీరు అందించినట్లు పేర్కొన్నారని అక్బరుద్దీన్ సభలో నిలదీసిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. కాళేశ్వరం బ్యారేజీ కొట్టుకుపోయిందని చేస్తున్న ప్రచారాన్ని కూడా కేటీఆర్ ఖండించారు. 12 లక్షల క్యూసెక్కుల భారీ వరద వచ్చినా బ్యారేజీ చెక్కుచెదరలేదని, అయినా 20 నెలలుగా దానికి మరమ్మతులు ఎందుకు చేయడం లేదని అక్బరుద్దీన్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. "ఇన్ని రోజులు కాళేశ్వరాన్ని 'కూలేశ్వరం' అంటూ విమర్శించిన నోళ్లే, ఇప్పుడు అదే ప్రాజెక్టు నీటితో హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నామని చెప్పడం విడ్డూరంగా ఉంది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ చర్యతో కాళేశ్వరం తెలంగాణకు కల్పతరువు, కామధేనువు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా అంగీకరించినట్లేనని ఆయన అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ విషయంలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. దాన్ని పూర్తి చేస్తానని శంకుస్థాపన రోజే చెప్పారని, కానీ ఆ గంధమల్ల రిజర్వాయర్‌కు కూడా కాళేశ్వరం అనుసంధాన ప్రాజెక్టయిన కొండ పోచమ్మ సాగర్ నుంచే నీళ్లు వస్తాయన్న నిజాన్ని విస్మరించరాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ఏపీలో 11 మంది ఐఏఎస్‌ల బదిలీ

- రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ లకు స్థాన చలనం




అమరావతి, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 11 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఈ బదిలీలు జరిగాయి. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవోగా సీనియర్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించారు. ప్రస్తుతం టీటీడీ ఈవోగా పనిచేస్తున్న శ్యామలరావును సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ముఖేశ్ కుమార్ మీనా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్, అటవీ పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై

# కొత్త అస్త్రం

- ప్రమాదకరమైన స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్‌కు సరికొత్త చికిత్స
- చైనా పరిశోధకుల ఆధ్వర్యంలో SHR-4849 ఔషధంపై తొలి ప్రయోగాలు
- దాదాపు 60 శాతం మందిలో వ్యాధిపై సానుకూల స్పందన
- 90 శాతానికి పైగా రోగులలో వ్యాధిని నియంత్రించినట్లు వెల్లడి



హైదరాబాద్, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: ప్రమాదకరమైన ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న రోగులకు ఆశలు రేకెత్తించే ఓ కొత్త అధ్యయనం వెలుగులోకి వచ్చింది. అత్యంత వేగంగా వ్యాపించే స్మాల్-సెల్ లంగ్ క్యాన్సర్ (SCLC) చికిత్స కోసం చైనా పరిశోధకులు అభివృద్ధి చేసిన ఓ కొత్త యాంటీబాడీ ఔషధం తొలి దశ క్లినికల్ ట్రయల్స్‌లోనే అద్భుతమైన ఫలితాలను కనబరిచింది. ఈ వ్యాధికి పరిమిత చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఈ కొత్త ఆవిష్కరణ వైద్య ప్రపంచంలో సరికొత్త ఆశలను నింపుతోంది. చైనాలోని షాన్‌డాంగ్ ఫస్ట్ మెడికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ లిన్లిన్ వాంగ్ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధన నిర్వహించింది. SHR-4849 (IDE849) అనే ఈ యాంటీబాడీ-డ్రగ్ కాంజుగేట్‌ను (ADC) మొత్తం 54 మంది రోగులపై ప్రయోగించారు. క్యాన్సర్ కణాలపై ఉండే డీఎల్ఎల్3 అనే ప్రొటీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ఔషధాన్ని రూపొందించారు. పరిశీలనకు అర్హులైన 42 మంది రోగులలో ఈ ఔషధం దాదాపు 59.5 శాతం మందిలో క్యాన్సర్‌పై సానుకూలంగా స్పందించింది. అంతేకాకుండా, 90.5 శాతం మందిలో వ్యాధిని విజయవంతంగా నియంత్రించినట్లు పరిశోధకులు గుర్తించారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా

# బీఆర్ఎస్

- ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నట్టు బీఆర్ఎస్ సంచలన ప్రకటన
- రైతుల సమస్యలపై నిరసనగా ఈ నిర్ణయం
- తెలంగాణలో యూరియా కొరతను పట్టించుకోవడం లేదని ఆరోపణ



హైదరాబాద్, సెప్టెంబర్ 08, నిజం చెపుతాం: దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈరోజు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే, అన్ని కోణాల్లో ఆలోచించి ఓటింగ్‌లో పాల్గొనకూడదని నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పలుమార్లు కోరినా వారు విఫలమయ్యారని సురేశ్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాల వైఫల్యానికి నిరసన తెలిపేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నామని, బ్యాలెట్‌పై 'నోటా'కు అవకాశం లేనందున ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉంటున్నామని వివరించారు

# సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ

రామగుండం సెప్టెంబర్ 8,( నిజం న్యూస్): సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్,పోలింగ్ కేంద్రాల జాబితా పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,స్థానిక సంస్థలైన ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందని అన్నారు.650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే వివిధ గ్రామాలలో మున్సిపాల్టీల్లో విలీనం అవ్వడం కారణంగా 3 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయని,ప్రస్తుతం జిల్లాలో 137 ఎంపిటిసి,13 జడ్పిటిసి స్థానాలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని అన్నారు.ఒక మేజర్ గ్రామ పంచాయతీ 2 ఎంపీటీసీ స్థానాల పరిధిలో ఉంటే ఒక కుటుంబంలోని సభ్యులందరూ ఒకే ఎంపీటీసీ స్థానంలో ఓటర్లుగా ఉండేలా చర్యలు చేపట్టామని



అన్నారు.డ్రాఫ్ట్ ఓటర్ జాబితా,పోలింగ్ కేంద్రాలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సెప్టెంబర్ 8 సాయంత్రం లోపు అందించాలని, సెప్టెంబర్ 9న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఓటర్ జాబితా లో అర్హులైన నూతన ఓటర్ల ను రెవెన్యూ డివిజన్ అధికారులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో.. కలపాలని అన్నారు.ఈ సమావేశంలో.. సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే జన్మదిన,వేడుకల సందర్భంగా రక్తదాన కార్యక్రమం

గార్ల,సెప్టెంబర్ 8, నిజం న్యూస్:- మండల కేంద్రమైన గార్ల ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఇల్లందు స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ప్రజా నేత, జన్మదిన వేడుకల సందర్భంగా, సెప్టెంబర్ 5న కాంగ్రెస్ అధినేత, ఎన్నో సంవత్సరంలుగా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు అండదండలుగా ఉంటూ, నమ్మకమైన కార్యకర్తలకు వెన్ను దండగా ఉండే, అశేష సేవలందిస్తున్న సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, గుండా వెంకటరెడ్డి, మండల నాయకులు ధనియాకుల రామారావు, భూక్య నాగేశ్వరరావు, ప్రవీణ్, పాషా, కోల కుమార్,పుంజు, హతి రామ్, మోయిన్, రామ్ కుమార్, డిజె శ్రీను, మరియు కాంగ్రెస్ నాయకుల శ్రేణుల, సమక్షంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకల సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు, సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మహబూబాద్ ఆధ్వర్యన కాంగ్రెస్ శ్రేణులు, యువతీ, యువకులు, సుమారు 65



మంది వరకు రక్త దానం చేయడం జరిగినది. అశేషంగా యువతీ యువకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు. కోరం కనకయ్య ఎమ్మెల్యే ఇంకా ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు సేవలు ఇంకా అందించాలని, కాంగ్రెస్ మండల శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల ప్రభుత్వ ఆసుపత్రి, తరపున డాక్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ గిరిజన తెగల మధ్య గొడవలు

**- తల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తక్షణమే తొలగించాలి**

**- ఎల్ హెచ్ పిఎస్ నగార భేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 08 నిజం న్యూస్:మరిపెడ గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తొలగించాలనిఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో భూక్య సుధాకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి లంబాడ హక్కుల పోరాట సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య గొవడలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను వెంటనే పార్టీ నుండి తొలగించాలన్నారు. సోయిలేని బాబురావు నీవు ఎప్పుడైన రాజ్యాంగం చదివినావా, చదివి ఉంటే ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టరని అన్నారు. సొంత రాజకీయ లాభాల కోసం అమాయక ప్రజలను మోసం చేస్తారా అని అన్నారు. మా వేషధారణ, భాషా యాస, సంప్రదాయాలను చూసి అనేక పోరాటాలు చేసిన తర్వాత గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించారన్నారు. ఏ ప్రభుత్వమైన ఏ కులానికైన రిజర్వేషన్ కావాలంటే ఇచ్చే విధంగా సహకరిస్తుంది తప్పా ఉన్న రిజర్వేషన్లను తొలగించారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందంటే అది కేవలం లంబాడీల వల్లనే అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. లంబాడీ జాతీపై ప్రేమ ఉంటే తక్షణమే వారిని పార్టీ నుండి తొలగించాలని, లేనిపక్షంలో సంఘం కార్యచరణ ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సూక్యానాయక్, సురేష్ నాయక్, సోమ్లా



నాయక్, లచ్చిరాం నాయక్, హరి నాయక్, సంధ్యా నాయక్, దామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద లైన మా ఇండ్లపై రోడ్డు మళ్లింపు అన్యాయాన్ని ఆపండి

గార్ల, సెప్టెంబర్ 8, నిజం న్యూస్: -

గార్ల మండలం బుద్ధారం గ్రామం నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వారు రెక్క ఆడితే డొక్కా నిండు నిరుపేదలు కూలీనాలీ చేసుకుని ఎన్నో ఇబ్బందులకు ఓర్చి పైసా పైసా కూడా పెట్టుకుని దాసిన సొమ్ముతో ఇళ్ల స్థలాలు కొనుక్కొని ప్రభుత్వం వారు దయ తలచి పక్కా గృహాలు మంజూరు చేస్తే ఇల్లు కట్టుకోవాలని ఆశగా ఎదురుచూస్తున్న వారికి నిరాశ ఎదురవుతుందని కావాలని కొంతమంది వేరే దారి రోడ్డు ఉండగా స్వార్థం కొరకు మా ఇల్లు పై రోడ్డు వేయాలని చూస్తున్నారని వాపోయారు. గార్ల నుండి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగి ఆ బ్రిడ్జి దగ్గర నుండి డోర్నకల్లు వైపు వెళుటకోసం రోడ్డు నిర్మాణం జరపాలని ప్రభుత్వం సర్వేలు కొనసాగించగా ఆ సర్వేలో వేరే ప్రాంతం నుండి రోడ్డు వెళ్లాలని ఉన్నప్పటికీని కొంతమంది స్వార్థపరుల ఒత్తిడి మేరకు అధికారులు వారితో కుమ్మక్కై రోడ్డు నిరుపేద గిరిజన ఎస్సీ బిసి కూలీల స్థలాల మీదుగా రోడ్డు మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు తెలిపారు. అధికారులు ప్రభుత్వం వారు ఎటువంటి ఒత్తిడికి లొంగకుండా రోడ్డు నిర్మాణం మా ఇల్లు ఇంటి స్థలాల వైపు నుంచి కాకుండా వేరే మార్గం



ద్వారా రోడ్డు నిర్మాణం చేపట్టాలని గార్ల మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కూడా జిల్లా కలెక్టర్ కు మంత్రి పొంగులేటికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కూడా వినతిపత్రం ఇచ్చినట్లు బాధితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటి శ్రీనివాస్ తోడేటి శీను మేడేపల్లి శీను గుంటి రామకృష్ణ మేకల కళ వతి మేకల లక్ష్మి యేసు బాసు లాలు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నేతల ముందస్తు అరెస్టు



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 8 నిజం చెప్పుతాం న్యూస్:

తిరుమలయపాలెం మండలంలో, పిండి ప్రోలు చెందిన శ్రీను,ప్రసాద్, మండలానికి చెందిన మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, ఎస్సీ వర్గీకరణపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని మాల మానాడు రాష్ట్ర కమిటీ పిలుపు ఇవ్వటంతో మంగళవారం తిరుమలాయపాలెం మండల మాల మహానాడు నాయకులు,మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాల మహానాడు మండల అధ్యక్షులు పప్పుల ప్రసాద్ యూనిట్ ఆఫ్ మాల మండల అధ్యక్షులు గుజ్జ రామకృష్ణ పప్పుల శ్రీనివాసరావు లను తిరుమలాయపాలెం పోలీసులు ముందు ముందస్తుగా అరెస్టు చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన కార్యక్రమం



జడ్చర్ల సెప్టెంబర్8, (నిజం చెపుతాం):

మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నరసింహులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారికి శాలువా కప్పి మెమెంటోలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని మంజుల,వైస్ చైర్ పర్సన్ సారిక, కౌన్సిలర్లు రమేష్,రాజు.నాయకులు అశోక్,వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



జడ్చర్ల సెప్టెంబర్ 8, (నిజం చెపుతాం)

ఈరోజు జడ్చర్ల మండలం కేంద్రంలోని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలోని కోడుగల్ గ్రామం వాయ ఎక్కువయిపల్లి వరకు బీటీ రోడ్డు గుంతల మెటల్ గా రాకపోకలు ప్రజలకు చాలా ఇబ్బందిగా మారడంలో ఈ విషయాన్ని మండల శాఖ పరిధిలోకి తీసుకొని స్థానిక తహసిల్దార్ కి మండలం బిజెపి శాఖ ఆధ్వర్యంలోని వినతి పత్రం ఇవ్వడం జరిగింది విషయాన్ని స్థానిక తహసిల్దార్ పరిధిలోకి తీసుకొని బీటీ రోడ్ సంబంధించిన కాంట్రాక్టర్ తో వెంటనే పనులు చేపించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యట రామకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు రమేష్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్ సీనియర్ నాయకులు శంకర్ నాయక్ మండల ఉపాధ్యక్షులు మహేష్ నాయకులు శ్రీశైలం జ్ఞానేశ్వర్ వినయ్ ఆనంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడు బుర్ర యాకయ్యకు సత్కారం




(నిజం చెపుతాం),బయ్యారం:సెప్టెంబర్.08:

మహబూబాబాద్ జిల్లాలోని శ్రీ చైతన్య ఈ టెక్నో స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నటువంటి బయ్యారం మండలానికి చెందిన బుర్ర యాకయ్య జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ప్రశంస పత్రంతో పాటు మెమొంటోను జిల్లా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండు మురళి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మదర్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్నీ నింపుతూ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తూ క్రీడారంగంలో అనేక మంది విద్యార్థులను ప్రతిభవంతులుగా తయారు చేశారని తెలిపారు.పాఠశాల అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయుడు యాకయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.వరుసగా రెండవసారి జిల్లా ప్రైవేట్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎన్నికవ్వడంపట్ల బయ్యారం పేరును జిల్లా స్థాయిలో నిలపడం గ్రామానికి నిజమైన గౌరవం అని పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గూడవల్లి లక్ష్మణరావు ఘనంగా పదవీ విరమణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి : సెప్టెంబర్ 8 :(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

మణుగూరు ఎల్ఐసి శాఖలో డెవలప్మెంట్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన గూడవల్లి లక్ష్మణరావు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మణుగూరులో సహచరులు, ఏజెంట్లు, బంధుమిత్రులు కలిసి ఆయనకు ఘన సన్మానం చేశారు.పదవీ విరమణ కార్యక్రమంలో పలువురు వ్యక్తులు మాట్లాడుతూ లక్ష్మణరావు తన సేవల కాలమంతా ఎల్ఐసి అభివృద్ధి కోసం కృషి చేసిన విధానాన్ని గుర్తుచేసుకున్నారు. ఏజెంట్లకు ప్రోత్సాహం ఇచ్చి, బృందాన్ని విజయవంతంగా ముందుకు నడిపించిన నాయకత్వం ఆయనదేనని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సహచర డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఏజెంట్లు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆయనకు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్స్ ఆర్. రామమూర్తి, భాగం రమేష్, కుర్రి నాగేశ్వరావు, రాజశేఖర్ రెడ్డి, కె .వేణు చిట్టి శ్రీనివాస్, మరియు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కీబీశేబీ చర్లకొళ్ళ శ్వేత రెడ్డి జ్ఞాపకార్థంగా అన్నప్రసాద కార్యక్రమం




జడ్చర్ల సెప్టెంబర్ 8, (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు డా. చర్లకోళ్ళ లక్ష్మారెడ్డి , సతీమణి కీబీశేబీ చర్లకొల్ల శ్వేత ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు మున్సిపల్ పరిధి లో ఉన్న శ్రీ సత్యేశ్వర సేవ ఆశ్రమం లో అన్నప్రసాద కార్యక్రమాన్ని రాజపూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్ ఏర్పాటు చేయగా జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణిల్ చందర్ , మాజీ మూడ డైరెక్టరర్స్, రాజాపూర్ మండలబి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, శ్రీశైలం యాదవ్ ,శ్రీకాంత్ , జడ్చర్ల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు వీరేష్ గారు, ముడిరెడ్డి,ఎంపీటీసీ శేకర్ గౌడ్, సర్పంచ్ రాయపల్లి, గంగాధర్ గౌడ్, రాజపూర్, యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్, బీసీసెల్ రజపూర్ అధ్యక్షుడు శేకర్ యాదవ్, కృష్ణయ్య గౌడ్, మల్లేష్, మహేష్,అనిల్ కుమార్,శేకర్ , తదితరులు పాల్గొని ఆశ్రమం లోని మానసిక దివ్యాంగులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకన్న జన్మదిన వేడుకలు.



(నిజం చెపుతాం),బయ్యారం:సెప్టెంబర్.08:

బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట ఉమ్మడి గ్రామపంచాయతీలో గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి అధ్యక్షతన ఇందిరాగాంధీ సెంటర్ లో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్ చేతుల మీదుగా బర్త్ డే కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.అనంతరం ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జుల కంటి సీతారాం రెడ్డి,వారితో పాటు ఉమ్మడి గ్రామపంచాయతీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ వార్డ్ నెంబర్లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు




ఏటూరు నాగారం సెప్టెంబర్ 8(నిజం న్యూస్)

ఈరోజు హైదరాబాద్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో టీచర్స్ డే సంభర్భంగా ఉత్తమ ఉపాధయ్యుడిగా శ్రీ.వావిలాల ముపీన్ కుమార్ గౌరవనీయ కార్మికశాఖ మంత్రి వివేక్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డ అందుకోవడం జరిగింది అని గౌరవ ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. గత 15 సంవత్సరాలుగా ఏటూరునాగారం ముపీన్ కుమార్ అందించిన సేవలకు గాను ఈ అవార్డ్ అందుకోవడం అభినదించ దగిన విషయం అని ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థులు శుభాకాంక్షలు తెలియచేశారు.

# వరద ముంపు పర్యటనలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్సీ



వరద ముంపు పర్యటనలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుని

మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ని కలిసిన ఎటపాక వైఎస్సార్ సీపీ నాయకులు

భద్రాచలం సెప్టెంబర్ 8(నిజం చెపుతాంన్యూస్):రాష్ట్రంలో విపరీతంగా కురిసిన వర్షాల కారణంగా గోదావరి వరదలు వచ్చి ముంపు ప్రాంతాలను ముంచడం జరిగింది.ముంపు ప్రాంతానికి గురైనటువంటి ప్రజలను మరియు అక్కడ ఉన్న వరదల వలన నష్టపోయిన రైతాంగాన్ని పరామర్శించడానికి వచ్చి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకునివాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తానని ఈ సందర్భంగా విలీన మండలాల ప్రజలకు ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా వి ఆర్ పురం మండలంలో విస్తృత పర్యటన చేసే క్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ధనలక్ష్మి ని కలిసి ఎటపాక మండలంలో ఉన్నటువంటి పలు సమస్యలను వివరించి వాటిని పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు కురినాల వెంకటేశ్వర్లు ( బుజ్జి) వైఎస్ఆర్సిపి మండల నాయకులు గుండాల ఉపసర్పంచ్ తోట శశికుమార్, వైఎస్ఆర్సిపి మండల యువజన నాయకులు ముత్తి బోయిన రాము, మండల సోషల్ మీడియా పై సాక్షి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో,తాసిల్దార్లకు మెమోరాండం



ఇందిరమ్మ ఇల్లులు లబ్ధిదారుల ఎనిర్లక్ష్యం,అవినీతికి పాల్పడుతున్న.గ్రామ పంచాయతీ కార్యదర్శిపై.

నేరేడుచర్ల, సెప్టెంబర్ 08/నిజం చెపుతాం న్యూస్: భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లుల అవకతవకలపై ఎమ్మార్వో , ఎంపీడీవో లకు మెమోరాండం ఇవ్వడం జరిగినది. బిజెపి మండలం అధ్యక్షులు రాజేష్ రెడ్డి మాట్లాడుతూ దిర్శించర్ల గ్రామాన్ని ఇందిరమ్మ ఇల్లుల కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంచుకొని 580 మంది అర్హుల లిస్టు తయారు చేయడం జరిగింది, కానీ దానిలో నుంచి కుదించి 328 మందికి కట్టుకోవడానికి ఆన్లైన్లో ఇచ్చారు వాటిలో ఇంకా ముగ్గు కూడా పోయకుండా కట్టుకోలేని అవసరం లేని వాళ్ళు దాదాపు 150 మంది ఉన్నారు వారి స్థానంలో కట్టుకోవడానికి సిద్ధంగా ఉండి అర్హత కలిగి ఉన్న వారికి ఆన్లైన్లో వచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది ఇదే విషయం గురించి అధికారులను చాలాసార్లు అడిగినా ఎంక్వైరీ చేసి కట్టుకొని వారిని రిమూవ్ చేయించి వారి స్థానంలో అర్హులను పంపుతామని గత రెండు నెలలుగా నిర్లక్ష్యం చేస్తున్నారు, దానివల్ల తాత్కాలిక ఒప్పందం చేసుకొని అర్హత లేని వాళ్ళు లిస్ట్ లో ఉన్న వారి పేరు మీద ఇల్లు కట్టుకోవడానికి ఆన్లైన్ చేస్తున్నారు, అర్హుల లిస్టును కూడా కట్టుకునే అవసరం లేని వాళ్లను ఇష్టానుసారంగా తయారు చేయడం వల్ల ఇలాంటి అవకతవకలు ఎన్నో జరుగుతున్నాయి నిజమైన పేదవారు ఇల్లు కట్టుకోవడం అనేది ఒక కలగానే మిగిలిపోతుందని వాపోతున్నారు. అవకతవకలు జరుగుతున్నాయి అర్హత ఉండి కట్టుకునే వారికి మిగిలిన వాటిని ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా కానీ పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అవినీతికి పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే మిగిలిన వాటి స్థానంలో అర్హులైన వారికి ఇల్లులు కేటాయించాల్సిందిగా లేదంటే ప్రజల పక్షాన పోరాడుతామని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, చింతకుంట్ల సోమిరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్తనబోయిన విజయకుమార్, జిల్లా నాయకులు ఆకుల జగతయ్య, అంబటి నాగేశ్వరరావు,నందిపాటి హిందూజ, మండల నాయకులు గొడ్డేటి పవన్ కుమార్, పుల్లెంల సతీష్, కటికం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు కొరత తీర్చాలని, దోపిడి దళారి వ్యవస్థ అరికట్టాలని సిపిఐ నిరసన




కాకినాడ, సెప్టెంబర్ 8 (నిజం ప్రతినిధి):రైతులకు ఎరువుల కొరతను తీర్చాలని,దోపిడీ దళారుల వ్యవస్థను అరికట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సామర్లకోటలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం మరియు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కార్యాలయం వద్ద సామర్లకోట సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్ది రెడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన జరిగింది. ఈ నిరసనకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సుమారు రెండు నెలలుగా యూరియా కొరత ఉందని ఆ కొరతను తీర్చడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని వారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అందేదని కానీ కొన్నిచోట్ల రైతు భరోసా కేంద్రాలు మూసివేసే పరిస్థితి ప్రభుత్వం తీసుకు వచ్చిందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా, సొసైటీల ద్వారా, పిండి కొట్టు ల ద్వారా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, యూరియా బస్తాలు రాజకీయంగా దళారులకు,భూస్వాములకు, మోతుపరులకు వారికి మాత్రమే అధిక స్థాయిలో యూరియా బస్తాలను అందిస్తున్నారని, చిన్న, సన్న కారు రైతులకు, కౌలు రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని, వారు తీవ్రతర ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సామర్లకోట, పెద్దాపురం, కిర్లంపూడి, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ తదితర ప్రాంతాల్లో అధికంగా యూరియా కొరత ఉందని, గతంలో యూరియా తీసుకునేందుకు నేరుగా రైతులు వెళ్లేవారని, ప్రస్తుతం టోకెన్లు రాత్రి సమయంలో కొంతమందికి పంపిణీ చేస్తే గంటల తరబడి టోకెన్లు తీసుకున్న తర్వాత కొంతమందికి మాత్రమే యూరియా అందుతుందని మిగతా వారికి లేదని స్టాక్ వచ్చిన తర్వాత ఫోన్లో చేస్తామని సొసైటీ లు వారు చెప్తున్నారు అని వారన్నారు. యూరియాలో దోపిడిదళారీ వ్యవస్థ బాగా పెరిగిందని,యూరియా బస్తా 250 ఉండేదాన్ని 400,500 అమ్ముతున్నారని దోపిడీ దళారి వ్యవస్థను అరికట్టాలని వారన్నారు. కొన్ని ప్రాంతాల్లో యూరియా కావాలంటే గులుకులు తప్పనిసరిగా కొనాలని అవి కొంటేనే యూరియా ఇస్తామని గులుకులు అవసరం లేకపోయినా కొనిపిస్తున్నారని వారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి రైతులందరికీ యూరియా బస్తా సక్రమంగా అందేటట్లు చూడాలని, దోపిడి దళారుల వ్యవస్థను అరికట్టాలని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, రైతులను ఆదుకోవాలని వారన్నారు. ఈ నిరసన అనంతరం తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని, పెద్దరెడ్ల అర్జున్ రావు, మడగల రమణ, బర్ల లక్ష్మీనారాయణ, నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల వర్గీకరణను చంద్రబాబు వెనక్కి తీసుకోవాలి



సీఎంగా దామోదరంను చేస్తే రాష్ట్ర విభజన ఆగేది
కాంగ్రెస్ ద్వారానే భారత రాజ్యాంగం పరిరక్షణ
ఆయిల్ కొనుగోలులో మోడీ ప్రభుత్వం భారీ కుంభకోణం
సిడబ్ల్యుసి సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ వెల్లడి

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)సెప్టెంబర్ 8:- దళితుల మధ్య వివాదాలను రెచ్చగొట్టి వారి వర్గీకరణ విభజనకు సహకరించిన సీఎం చంద్రబాబు తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అలాగే ఆంధ్ర రాష్ట్ర విభజన జరగకుండా ఉండేందుకు దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తర్వాత అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డికి బదులుగా తెలంగాణకు చెందిన దామోదరం రాజనరసింహకు సీఎం పదవి తమ కాంగ్రెస్ పార్టీ కట్టబెడితే రాష్ట్ర విభజన జరిగేది కాదని సిడబ్ల్యుసి సభ్యుడు, కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. సోమవారం కాకినాడలో చింతామోహన్ హోటల్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే భారత రాజ్యాంగ పరిరక్షణ జరుగుతుందని అందులో భాగంగా కుప్పం నుంచి చేపట్టిన యాత్ర సోమవారం సాయంత్రం కాకినాడకు చేరుతుందని చెప్పారు. ఈ సందర్భంగా చింతా మోహన్ మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీకి దళితులంతా అండగా ఉన్నారని తెలుసుకున్న టీడీపీ వారిని విభజించేందుకు కుట్రను ఆనాడే పన్నారన్నారు. రాష్ట్ర విభజన విషయంలో కూడా కేసీఆర్ వెనుక మాదిగలు రాజ్యాధికారం దిశగా ఉండడంతో విభజన జరిగిందన్నారు. దళితుల మనోభావాలను ఆయా ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని లేని పక్షంలో భారతదేశం రెండుగా విడిపోతుందని మోహన్ చెప్పారు. దళితుల్లో సుమారు 800 వరకు ఉప కులాలు కులాలు ఉన్నాయని ఒక్క ఉత్తరప్రదేశ్లో 87 ఉన్నాయన్నారు. అందువల్ల వర్గీకరణ విషయాన్ని సీఎం చంద్రబాబు వెనక్కి తీసుకోవాలని దళితులు కష్టాల్లో, కన్నీళ్లతో జీవిస్తున్నారని వివరించారు. ప్రధాని మోడీ 11 ఏళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన 2029 వరకు ఆ హోదాలో ఉండరనే నమ్మకం తనకు ఉందన్నారు. రష్యా నుంచి లీటర్ 30 రూపాయలు కొన్న పెట్రోల్ను బంకుల్లో 115 రూపాయలకు అమ్ముతున్నారని ఈ 85 రూపాయల వ్యత్యాసం ఎక్కడికి పోతుందో బయటకు చెప్పడం లేదన్నారు. ఈ వచ్చిన నగదు వ్యత్యాసంను మోడీ సన్నిహితులైన ఇద్దరు మిత్రులకు పంచుతున్నారని చెప్పారు. అలాగే 14 లక్షల కోట్ల రూపాయలను బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారని చెప్పారు. ఈ విధంగా ఆయిల్ కుంభకోణం, 14 లక్షల కోట్ల రుణమాఫీ విషయంపై బీజేపీ శ్రేణుల్లో అంతర్మధనం జరుగుతుందని దీనిపై వారు ఎటువంటి సమాధానం చెప్పకుండా మిన్నకుండి పోతున్నారన్నారు. రాష్ట్రంలో వాట్సాప్ పాలన కాకుండా వాటాల పాలన సాగుతుందన్నారు. అమరావతిలో 70వేల ఎకరాలు రైతుల నుంచి బలవంతంగా సేకరించి పారిశ్రామిక వేత్తలకు కారుచౌకగా భూములు కట్టబెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం సీఎం చంద్రబాబు చేస్తున్నారన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కేవలం మోడీ, అమిత్ షా భజనలు చేయడానికి పనిచేస్తుందన్నారు. బీహార్ రాష్ట్రంలో ఒక్క సింగల్ రూమ్ ఉన్న ఇంటిలో 70 దొంగ ఓట్లు చేర్పించారన్నారు. సీఎం చంద్రబాబు ఆరోగ్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే మెడికల్ కళాశాల సీట్లను ప్రైవేటు పరం చేసే విషయాన్ని మానుకోవాలని మోహన్ హితవు పలికారు. చంద్రబాబు, మోడీ విధానాల వల్ల ఎంతోమంది పేదలుగా మారుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల సానుభూతి పెరుగుతుందని బయటికి వెళ్లిన నాయకులంతా తిరిగి వస్తారని 2029లో అధికారంలోకి వస్తుందని చింతా మోహన్ చెప్పారు.

# గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



హుజూర్ నగర్ సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ : హుజూర్ నగర్ పట్టణంలో జై గౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం హుజూర్నగర్ లో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ తల్లి గుడిలో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్, ఆధ్వర్యంలో సోమగాని నరసింహ గౌడ్ అధ్యక్షతన నూతన జై గౌడ కమిటీని నిర్ణయించడం జరిగింది. జై గౌడ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ హరీష్ గౌడ్, హుజూర్నగర్ జై గౌడ పట్టణ అధ్యక్షులు వల్లదాసు నాగరాజు గౌడ్, జై గౌడ పట్టణ ప్రధాన కార్యదర్శి సోమగాని మహేష్ గౌడ్ నీ,నియమించడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక వేదికగా పిజిఆర్ఎస్ కు 55 ఆర్జీలు



పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి – జిల్లా ఎస్పీ బిందు మాధవ్

కాకినాడ, సెప్టెంబర్ 8 (నిజం ప్రతినిధి): సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 55 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను పారదర్శకతతో నిర్ణిత గడుగులోకి పరిష్కరించాలి..



కాకినాడ, సెప్టెంబర్ 8 (నిజం ప్రతినిధి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలను పారదర్శకతతో, నిర్ణిత గడువులోపు పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు తదితర అధికారులు హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం -480 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలకు తప్పనిసరిగా గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకతతో అర్జీలకు పరిష్కారం అందించాలని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ ఆర్జీలు(మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల, సెప్టెంబర్ 8/నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మండలం మేడారం గ్రామం ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సోమవారం మేడారం హైస్కూలు ఉపాధ్యాయలకు సన్మాన కార్యక్రమం జగినది ప్రధాన ఉపాద్యాయుడు పరుశరాములు, ఉపాధ్యాయులు టి, నవ్య. సత్యనారాయణ,కవిత, డి.శ్రీనివాస్, పి. శ్రీనివాస్, భాస్కర్ . పులమాలతో శాలువా ఫిల్డ్ సన్మానించటం జరిగినది.కావున సభ్యులు పాల్గొన్నావారు ఆర్యవైశ్య మండల నాయకులు రాచకొండ శ్రీనివాసరావు, కొత్తలక్ష్మణ్ వుటుకూరి నటరాజ, ఉప్పల పుల్లయ్య,గజ్జల కోటేశ్వరావు, నీలా రాంముర్తి,చెరకు రాము,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పోలిశెట్టి శ్రీధర్



నేరేడుచర్ల, సెప్టెంబర్ 08/నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మండలం పులగంబండ ఎంపీపీఎస్ షాఠశాల ఉపాధ్యాయుడు పోలిశెట్టి శ్రీధర్ జిల్లా ఉత్తమఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో గురుపూజోత్సవం సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ చేతుల మీదుగా శ్రీధర్ ప్రశంస పత్రం అందుకొనున్నారు. బిఎడ్ పూర్తి చేసి 2010 లో ఉద్యోగం సాధించారు.మొదటిగా ఉమ్మడి నేరేడుచర్ల మండలం కోమటికుంట యుపిఎస్ పాఠశాలలో 2010- 15 సంవత్సరం వరకు, ట్రాన్స్ఫర్ లో భాగంగా పెదవూర మండల పరిధిలోని భట్టుగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో 2015- 2022 సంవత్సరం వరకు, 2022 సంవత్సరం నుంచి నేరేడుచర్ల మండల పరిధిలోని పులగంబండ ఎంపీపీఎస్ పాఠశాలలో పని చేస్తున్నారు. అంతేకాకుండా 2011 నుంచి మండల రిసోర్స్ పర్సన్ గా 2022 సంవత్సరం నుంచి జిల్లా రిసోర్స్ పర్సన్ గా సేవలందించిన శ్రీధర్ ఇలా తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్ది ఉన్నత స్థానాల్లో నిలిపారు.

# గాలికుంటు వ్యాధి నివారణ పై పాడి రైతులు అవగాహన పెంపొందించుకోవాలి..



కాకినాడ, సెప్టెంబర్ 8 (నిజం ప్రతినిధి):పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒకటే మార్గమని ఈ వ్యాధి నివారణపై పాడి రైతులు అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధకటీకాల కార్యక్రమంపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈనెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరుగనున్న ఈ కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పశు సంవర్ధక జేడీ డా.కె.కృష్ణమూర్తి, డీడీ డా.డీబీఆర్.అంబేద్కర్, ఏడీ డా.ఎం దినకర్, డా. గిరీష్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తునిద్రలో సచివాలయ సిబ్బంది

ఇష్టారాజ్యంగా వెలుస్తున్న బడ్డీలు
-ఎన్ని ఫిర్యాదులు చేసినా షరా మామూలే....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)సెప్టెంబరు 8:- ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజలున్న ప్రాంతాల్లోనే వార్డు సచివాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. త్వరితగతిన సమస్యలు పరిష్కారం కావాల్సి వుండగా, కొందరి అలసత్వం కారణంగా అవి అభాసుపాలవుతున్నాయి. వివరాల్లోకి వెళితే గత కొంతకాలంగా స్థానిక మోహర్ నగర్ పరిధి జీపీటీ రోడ్డులో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా మురుగుపారే డ్రెయినేజీపై బడ్డీలు ఏర్పాటు చేశారు. స్థానికులు వీటిపై నగరపాలక సంస్థ అధికారులకు ఫిర్యాదులు చేసినా, ఆక్రమణలు యధారాజా తద ప్రజా అన్న చందంగా తయారయ్యాయి. ఏ పార్టీ వుంటే ఆ పార్టీ పేరుచెప్పుకుంటున్న చోటామోటా నాయకులు కొందరు ఇటువంటి ఆక్రమణలకు ఊతమిస్తున్నారు. దాంతో మురుగుపారే డ్రెయినేజీలు సైతం కబ్జాలకు గురవుతున్నాయి. మొగ్గదశలోనే



ఆక్రమణలను అడ్డుకోవాల్సిన స్థానిక సచివాలయ సిబ్బంది నిర్లిప్తత, నిద్రమత్తు కారణంగా ఆక్రమణలు విస్తరిస్తున్నాయి. పైగా ఫలానా వ్యక్తి మీపై ఫిర్యాదు చేశారని ఫిర్యాదుదారుల గోప్యతకు భంగం కలిగించడం వీరికి అలవాటుగా మారింది. డ్రెయిన్లపై బడ్డీలకు అనుమతుల్లేవని నగరపాలక సంస్థ అధికారులు ఓ పక్క చెబుతున్నప్పటికీ, వాటిపై చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ వైఫల్యం కనిపిస్తోంది. రద్దీప్రాంతమైన జీపీటి రోడ్డులో కొందరు వ్యాపారులు రోడ్లపై అడ్డంగా ప్రచార బోర్డులు ఏర్పాటు చేసినా ఎవరికీ పట్టడం లేదు. దీనిపై నగరపాలక సంస్థ అధికారులు ఇకనైనా కళ్లు తెరచి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీసీల విజయోత్సవ సభ పేరుతో కొత్త డ్రామా..

జడ్చర్ల సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
బీసీల కొరకు కాంగ్రెస్ పార్టీ ఏమి సాధించిందని
ఈనెల15న కామారెడ్డిలో బీసీల విజయోత్సవ సభ నిర్వహించలనుకొని మరో కొత్త డ్రామాకు తెర లేపిందని
బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో విమర్శించారు.. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి కోర్టుల్లో నిలబడని జీవోలు ఇచ్చి, ఎవరైనా కోర్టుకు వెళితే ఉత్తర్వులు కొట్టి వేయడం ఖాయమని తెలిసి కూడా మరోసారి బీసీలను మోసగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.. ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విద్య, ఉద్యోగాల్లో కల్పించిన తర్వాతనే విజయోత్సవ సభ నిర్వహిస్తే బాగుంటుందని అప్పుడు బీసీ సమాజం మొత్తం హర్షించే అవకాశం ఉంటుంది కానీ బీసీ లను మభ్య పెట్టేందుకు మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మరోసారి కొత్త డ్రామాలు ఆడుతుందని ఆయన విమర్శించారు..
బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు విధించిన 50% సీలింగ్ ప్రకారం పార్లమెంట్లో చట్ట సవరణ చేయవలసి ఉంటుంది కానీ కాంగ్రెస్ పార్టీ ఆ వైపుగా ప్రయత్నాలు చేయకుండా అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్రంలో హడావుడి చేసి జీవోల పేరుతో, పంచాయతీరాజ్ చట్ట సవరణల పేరుతో ముందుకు వెళ్తే జరిగేది శూన్యమని బీసీలను మభ్య పెట్టేందుకు, మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ చర్యలతో ముందుకు వెళ్తూ బీసీలకు ఏదో మేలు చేసినట్లుగా ప్రచారం చేసుకునేందుకు కామారెడ్డిలో విజయోత్సవ సభను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు కనబడుతుందని శ్రీనివాస్ సాగర్ విమర్శించారు..



## ఓటర్ లిస్టు పై అభ్యంతరాల స్వీకరణ



నేరడిగొండ సెప్టెంబర్ 08(నిజం చెపుతాం ):నేడు నేరడిగొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గారి కార్యాలయంలో ఆల్ పార్టీ మీటింగ్ ఎంపీడీఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అన్ని పార్టీల నాయకులు హాజరై ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సమావేశంలో నేరడిగొండ మండల భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు అల్లూరి శివారెడ్డి గారి ఆదేశాల మేరకు భారాస నాయకులు సాబ్లే సంతోష్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాబోవు మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం రూపొందించిన జాబితాను అధికారులు మా ముందు ప్రదర్శించడం జరిగింది. ఆ జాబితాను క్షుణంగా పరిశీలించిన అనంతరం కొన్ని అనుమానాలను వారి దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవడం జరిగింది.

## కుమారి నివాసికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులి





నేరడిగొండ సెప్టెంబర్ 08,(నిజం చెపుతాం ):నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామానికి చెందిన వొర్స రాజేందర్ సేవలకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు వొర్స రాజేందర్ తలమడుగు మండల కేంద్రం లో పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయయూనిగా పనిచేస్తున్నారు క్రమశిక్షణ విలువలతో విద్యను అందిస్తూ విద్యార్థుల కు భవిష్యత్తు పట్ల మార్గ నిర్దేశం చేసినందుకు గాను అవార్డు అందుకున్నారు ఇది తెలుసుకున్న రాష్ట్ర నాయకుడు డాక్టర్ రవికిరణ్ యాదవ్ జిల్లా యాదవ సంఘ%శీ% ఆధ్వర్యంలో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో అసుర హన్మాండ్లు యాదవ్. మంచాల మల్లయ్య యాదవ్ నర్ర నవీన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## వృద్ధుల వికలాంగుల వితంతువుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముట్టడి



అదిలాబాద్ సెప్టెంబర్ 07,(నిజం చెబుతాం) అదిలాబాద్ జిల్లా కేంద్రంలో విహెచ్ పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ కల్లేపల్లి ప్రేమ్ రాజ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేయడం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల వితంతువుల వికలాంగుల ఒంటరి మహిళల చేనేత మరియు బీడీ కార్మికుల పెన్షన్లను 2016ల ను నాలుగువేల రూపాయలు వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 రూపాయలు చేస్తామని అదేవిధంగా మంచానికే పరిమితమై కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పినటువంటి సర్కారు అధికారంలోకి రాగానే వారిని మోసం చేసిందని సందే కార్తీక్ మాదిగ ఆరోపించారు పక్క రాష్ట్రంలో ఉన్నటువంటి చంద్రబాబునాయుడు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగానే 4000 మరియు 6000 రూపాయలు మరియు 15 వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఆడవారికి అందాల పోటీల మీద వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు అదేవిధంగా కాలేశ్వరం కమిషన్ పేరు మీద కోట్ల రూపాయలు విచారణ పేరుమీద వృధా చేస్తున్నారు తప్పితే పెన్షన్ల మీద ఆధారపడి జీవిస్తున్నటువంటి వారికి మాత్రం న్యాయం చేయట్లేదు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధానికి దిగుతామని ఈనెల 12వ తారీఖున మరొకసారి అన్ని మండల ఎమ్మార్వో ఆఫీస్ల ముందు ధర్నాలు చేస్తామని త్వరలో జాతీయ రహదారుల దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు పెంచుతామని హామీ ఇచ్చి పెన్షన్లను పెంచకపోతే ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని జరిగేటువంటి పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయం ముట్టడి అనంతరం డిఆర్డిఏ పిడి, ఐసిడిఎస్ పిడి గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు కలెపల్లి ప్రేమ్ రాజు మాదిగ, సీనియర్ నాయకులు షేక్ మైబూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులుప్రధాన బర్కుంట సుభాష్, లేటి శీను, మౌరావు రాకేష్, ఇండ్ల ఎల్లన్న, కారెం రవి, అనేపాగ అశోక్ పుల్లూరి రాజన్న అశోక్ చాదర్, దాసరి అశోక్, అలాలి ఆడేళ్లు తాళ్లపల్లి పోచన్న, జామిలే నాందేవ్, పల్లవి, గంగమ్మ, కనక క్రిషన్, షేక్ మొయినుద్దీన్, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెల కొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి



సిపిఎం మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ డిమాండ్ చేసినాడు

హుజూర్నగర్ మండలం సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ (రూరల్):

హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామ శాఖ సమావేశం కందులు వీరస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పోషన బోయిన హుస్సేన్ మాట్లాడుతూ రైతాంగానికి సరిపడా యూరియా గ్రామాల్లో వెంటనే అందించాలని గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యలును పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామాల్లో ఉన్నటువంటి సొసైటీ ముందు బారులు తీసి నిలబడిన ఒక్క యూరియా బస్తా కూడా దొరకడం లేదు సొసైటీ ముందు ధర్నా చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు యూరియాకొరతకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని రాష్ట్రానికి తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసర ఉండగా ఐదు లక్షల యూరియాని మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకోవడంతో రైతాంగం ఇబ్బందులు పడుతున్నారు ఇందిరమ్మ ఇల్లులు అర్హులు కు ఇవ్వకుండా అనర్హులు పంపిణీ చేశారని తెలిపారు వర్షాకాలం ప్రారంభమైన పారిశుద్ధ్యం మెరుగ్గా లేకపోవడంతో ప్రజలందరికీ విష జ్వరాలు వస్తున్నాయని వెంటనే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని గత రెండు సంవత్సరాల నుండి వితంతువు వికలాంగులు వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు వారికి వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు అమరవరం గ్రామ నుండి బక్క మంతుల గూడెం వరకు లింకు రోడ్డు ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రైతులకు రవాణా సౌకర్యం దగ్గరగా ఉంటుందని అన్నారు అమరవరం నుండి అంజలిపురం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం కోసం వ్యవసాయ అధికారులు గ్రామాలలో ప్రకటించి వివరాలు సేకరించాలని తెలిపారు స్థానిక సంస్థకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన తో అభివృద్ధి జరగటం లేదని ప్రజల సమస్యలు పరిష్కారం చేయలేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తీవ్రత చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల శాఖ అధ్యక్షులు కందుల వీరస్వామి సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ కాసిం మండల కమిటీ సభ్యులు సైదా గ్రామ శాఖ సభ్యులు తేనె సీతారాములు కందుల వీరస్వామి పిన్నె బోయినలింగయ్య వీరబాబు షేక్ రాబియా గోపి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం



హుజూర్ నగర్ సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్ :

టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు హుజూర్నగర్ సిపిఎం ఆఫీస్ ఆవరణలో చాతి ఎక్సరే శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ క్షయవ్యాధి త్వరగా గుర్తించి చికిత్స ప్రారంభించడం, 2025 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈరోజు ఎక్సరే శిబిరంలో 115 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, టీబీ కోఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, విజయ శ్రీ, ట్రీట్మెంట్ సూపర్వైజర్ మమత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంప్



ఇచ్చోడ సెప్టెంబర్ 08,(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆశ్రమ బాలికల పాఠశాలలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అదేవిధంగా 40 మంది బాలికలకు సోమవారం డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ర్యాలీ తీయడం జరిగింది. మరియు బాలికలకు కండ్లకు సంబంధించిన మెడికల్ పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బ్రహ్మానందరెడ్డి ఆప్తమిక , ఆపుతాల్మిక్ భాస్కరరావు, హెల్త్ అసిస్టెంట్ సుభాష్, హెల్త్ సూపర్వైజర్ ఉత్తమ్ , ఏఎన్ఎం సుధారాణి, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉత్తం పాఠశాల సిబ్బంది ,పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు హేయమైన చర్య



నాగారం సెప్టెంబర్08. నిజం చెపుతాం:

ముందస్తు అరెస్టులు హేయమైన చర్య అని నాగారం మండల మాలమహానాడు నాయకులు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం చేపడితే ముందస్తు అరెస్ట్ చేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణతో మాలలకు తీవ్ర అన్యాయం చేసిందని, జీవో 99 రద్దు చేయాలి, రోస్టర్ విధానంలో 22 నుంచి 16 కు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల అధ్యక్షులు పెరమళ్ళ జాన్ వెస్లీ, మాల మహానాడు ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, మండల ఉపాధ్యక్షులు వంపు అమృతం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల శేఖర్, కనిగిరి మాల మహానాడు అధ్యక్షులు గోరంట్ల సామెల్, కరుణ యూత్ అధ్యక్షులు బొంద కోళ్ల సురేష్, చింటూ, పెరమళ్ళ సునీల్, బోడ సుమన్, భాష మల్ల సందీప్, తదితరులు.

## వాసవి క్లబ్ వాసవి వనిత లెజెండ్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ కి ఆర్థిక సాయం




హుజూర్ నగర్ సెప్టెంబర్ 8 నిజం చెపుతాం న్యూస్: వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ లెజెండ్ వారి ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ నందు దాతలు ఊర వెంకయ్య ఇందిరా ద్వారా క్లాసులో రిపేరు నిమిత్తం 20000 రూపాయలు , తొడుపునూరు శేఖర్ విజయలక్ష్మి ద్వారా కరంటు సామాను 18 వేల రూపాయలు, ఓరుగంటి రాజ్యలక్ష్మి నాగేశ్వరరావు వార్డు మాజీ కౌన్సిలర్ ద్వారా 10 కుర్చీలు ప్లస్ 300 మంది పిల్లలకు ఐడీ కార్డు లు నిమిత్తము 18 వేల రూపాయలు ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి కి వారి స్టాప్ కి అందజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో డిస్టిక్ వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కర్ , డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్ , వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు సెక్రటరీ వీరవెల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వనితా క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు, ప్రవల్లిక హరీష్, లీల రమేష్,గీత నిత్యశ్రీ,స్రవంతి, పావని,రాజేశ్వరి, శ్రీదేవి శ్రీనివాస్, జెడ్ సి రామ్ నరేష్ ప్రవీణ్,గోపి దయాకర్ సతీషు , తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి శ్రీకాంత్ ఎన్నిక



నాగారం సెప్టెంబర్08. నిజం చెపుతాం:

తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గ ఎన్నిక సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నాగారం సర్కిల్ పరిధిలోని తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారధి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారధి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్లెల రాములు, ఉపాధ్యక్షులుగా ఒంటెపాక ప్రియాంక, సహాయ కార్యదర్శి. గడ్డం ఉదయ్, కోశాధికారి పాక ఉపేందర్, గౌరవ సలహాదారులు, మాగి శంకర్, ఈర్ల సైదులు టీం లీడర్స్, కాటి నాగరాజు, పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, ఈర్ల సైదులు, వేముల శ్రావణ్, మేడిపల్లి వేణు, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల, కుందమల్ల నాగలక్ష్మి, మేడి ఇంద్రజ, మేడి ప్రియదర్శిని, నెమ్మాది స్రవంతి, ములకలపల్లి మల్లమ్మ, సిరి పంగి రాధ, పోతరాజు శిరీష, తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట ప్రజల ప్రయోజనాలు కాపాడడం కోసం ప్రజావాణి పార్టీ కి ఓటేయ్యండి




సెప్టెంబర్ 9 నిజం చెపుతాం సూర్యాపేట న్యూస్:

సూర్యాపేట ప్రజలందరు కలసి ( ఎ ˊ జ ల బాగుకోసం,ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కొరకు ప్రజావాణి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినైన లింగిడి వేంకటేశ్వర్లు అను నాకు రాబోయే ఎమ్మెల్యే ఎన్నికల్లో భరోసాతో ఓట్లు వేసి గెలిపించాలని కోరుచున్నాను.అవినీతినీ పెంచి పోషిస్తున్న ఏ ఒక్క పాత పార్టీ ముఖం చూడకుండా కొత్తపార్టీ,కొత్త అభ్యర్థి సూర్యాపేట ప్రజల ప్రయోజనాలు కాపాడుతారనే నమ్మకం తో ఓట్లు వెయ్యాలని ఇప్పటినుండే మానసికంగా సిద్ధమై ఉండాలని సూర్యాపేట ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నా అని ప్రజావాణి పార్టీ జాతీయ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు కోరారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా పసునూరు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్



నాగారం సెప్టెంబర్ 08. నిజం చెపుతాం: నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్ పిజిటి తెలుగు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుని గురించి మాట్లాడుతూ నియమ నిబద్ధతతో ఉంటూ విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతూ సేవా దృక్పథంతో పాఠశాల అభివృద్ధికి తోడ్పడినారు అని అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సూర్యాపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అందుకోబోతున్నారు అని తెలిపారు, అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమసుందర్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు అదేవిధంగా ఈ అవార్డు నా యొక్క విధి నిర్వహణలో ఇంకా ఎక్కువ బాధ్యత పెరిగింది అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు కాటమల్ల సోమ సుందర్ ని పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## పాఠశాల క్రీడా పోటీల్లో పానుగోడు విద్యార్థుల ప్రభంజనం



గరిడేపల్లి సెప్టెంబర్ 08(నిజం చెపుతాం): మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పా న ు గో డ ు విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రభంజనం చాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి తెలిపారు. సోమవారం రోజు పాఠశాల ప్రాంగణంలో వివిధ క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో చూపించిన ప్రతిభ అమోఘమైందన్నారు. మండలంలో పొనుగోడు విద్యార్థులు చూపిన ప్రతిభ మన పాఠశాలకు గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఇందులో కబడ్డీ అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారని, కబడ్డీ అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానంతో ప్రతిభ చాటారన్నారు. ఖో – ఖో అండర్ 14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి, వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం, అండర్ 17 బాలుర విభాగంలో ద్వితీయ స్థానంతో పాటు, ఇదే వాలీబాల్ క్రీడలో అండర్ 17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుని సత్తా చాటిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలన్నారు. ఇంతటి క్రీడా విజయాలను అందించడానికి విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాన్ని అందించి ఏకలవ్యుడిలా శిక్షణ కొనసాగించిన క్రీడా ఉపాధ్యాయులు కె రాంప్రసాద్ ని పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంబురాల్లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కట్ట శ్రీను, ప్రభాకర్, శ్రీనివాస్, పంతంగి శ్రీనివాస్, నగేష్, కోటేశ్వరరావు, మణికుమారి, జ్యోతి, సుజాత, అరుణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా



జాతీయ నాయకుల ఫ్లెక్సీలను తొలగించి అవమానించిన కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి....

కోదాడ, సెప్టెంబర్ 08( నిజం చెపుతాం ):

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆద్యుడు అయినటువంటి బాలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ ల ఫ్లెక్సీలను సిబ్బందితో తొలగించి అవమానించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కోదాడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కనగల నారాయణ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా విగ్నేశ్వరుడి శోభాయాత్రకు స్వాగతం, వీడ్కోలు పలకడానికి ఏర్పాటుచేసిన వేదికలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, హిందూ సంఘాలను సంప్రదించకుండా ప్రోటోకాల్ పాటించకపోగా విగ్నేశ్వరుడి ఫోటోతో కూడిన దేశ నాయకుల ఫ్లెక్సీ ని కాంగ్రెస్ నాయకుల మాటలు విని దౌర్జన్యంగా కమిషనర్ తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారం రోజుల్లో బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగాచార్యులు, సీతారామిరెడ్డి, నవీన్, పుల్లారావు, సతీష్,నాగేశ్వరరావు, వీరబాబు, లక్ష్మణ్, యాద వేణు, మహేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల హామీలను అమలు చేయాలి




ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను రెండు సంవత్సరాలు గడిచినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలేదని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆలేరు పట్టణంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కల్లుగీత కార్మిక సంఘం ఆలేరు మండల 10వ మహాసభలో ఆయన మాట్లాడాతూ గీత వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని,జీవనోపాధి కోసం మృతి ప్రమాదాన్ని భరిస్తూ కార్మికులు కష్టపడుతున్నారని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇస్తూ,అనంతరం కార్మికుల సమస్యలను విస్మరించడం అన్ని పార్టీలకూ అలవాటైందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా ప్రతి గీత కార్మికుడికి 4,000 వృద్ధాప్య పెన్షన్,ఉచిత మోటార్ సైకిల్,ప్రతి కుటుంబానికి 2 లక్షల సబ్సిడీ రుణం,ప్రమాద మరణ పరిహారం (ఎక్స్‌గ్రేషియా) 10 లక్షలకు పెంపు,పెండింగ్‌లో ఉన్న 710 కేసులకు 12 కోట్ల ఎక్స్‌గ్రేషియా విడుదల,రాష్ట్రంలోని వైన్‌షాపుల్లో 25% షాపులు గీతా కార్మికులకు కేటాయింపు,ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగితే ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని జయరాములు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాగీరు కృష్ణయ్య,రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి,రాష్ట్ర నాయకులు దూపటి వెంకటేష్,మొరిగాడి చంద్రశేఖర్,మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి,కార్యదర్శి మిట్ట శంకరయ్యతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతాయి



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
69వ పాఠశాలల ఆలేరు మండల స్థాయి క్రీడోత్సవాలను ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ స్థానిక జే.ఎం.జే పాఠశాలలో సోమవారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ,సహనము,పట్టుదల పెంపొందించడమే కాకుండా శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని తెలిపారు.క్రీడాకారులు అత్యున్నత ప్రతిభను కనబరిచి మండలానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జే.ఎం.జే పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ఆగ్నెస్,వ్యాయామ ఉపాధ్యాయులు గడసంతల మధుసూదన్,మాదాని జోసెఫ్,రీటా,వసంత కుమార్, ఆర్.కవిత , గడసంతల భాస్కర్, విజయలక్ష్మి ,వరలక్ష్మి,సందీప్,కవిత,సుహాసిని, శ్రీలత, శివకుమార్,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాస్యత దినోత్సవం



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు మందనపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడం,చిత్రలేఖనంపై ఆసక్తిని పెంపొందించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.సయ్యద్,ఉపాధ్యాయులు యం.అఖిల,భవిత పాల్గొన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా హాజరయ్యారు.అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.

# పదవీ విరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని శారాజీపేట (ఫ్రెండ్స్) అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్,ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీరాములు లు అన్నారు. ఆదివారం మండలంలోని శారాజీపేటలో జరిగిన సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్‌గా సేవలందించి పదవీ విరమణ పొందిన దూడల యాదగిరి,ఉపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన పంతుల శ్రీనివాస్,దూరదర్శన్ టీవీ విభాగంలో పనిచేసిన దూడల శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు.సన్మానితులు మాట్లాడుతూ పదవీ విరమణ ఉద్యోగానికే కానీ మనస్సుకు కాదని,సమాజ అభివృద్ధిలో భాగస్వాములవుతూ పుట్టిన ఊరుకు పేరు తెచ్చేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో సంస్థ సభ్యులు మంత్రి దేవేందర్,దూడల వీరస్వామి,బత్తుల కృష్ణారెడ్డి,సీత దామోదర్,చింతల రామకృష్ణ,దూడల సత్యనారాయణ,మహమ్మద్ సత్తార్,అయిల కొమురయ్య,పెండ్యాల రఘునందన్,మొరిగాడి రమేష్,గిరి ఆంజనేయులు,కొత్తజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం



తుర్కపల్లి, సెప్టెంబర్ 08(నిజం చెపుతాం) :
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ పోలింగ్ స్టేషన్లో, ఓటర్ జాబితా పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ధనావత్ శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ఎరుకల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు పరమేష్ యాదవ్, గిద్దె కరుణాకర్, బిజెపి పార్టీ ప్రతినిధులు మేకల శ్రీనివాస్ యాదవ్ ,కనకయ్య, సిపిఎం పార్టీ ప్రతినిధి పోతరాజు జహంగీర్, సిపిఐ పార్టీ ప్రతినిధి సిల్వేరు దుర్గయ్య, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు వినోద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు సంతోష్, జహంగీర్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలపై అభ్యంతరలు స్వీకరణ

రాజపేట,సెప్టెంబర్ 8(నిజంచెపుతాం)
రాజపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం సోమవారం మండల ప్రాదేశిక నియోజకవర్గల ఓటర్ల జాబితాల పై రాజకీయ పార్టీ నాయకులతో ఎంపీడీవో నాగవేణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాల స్వీకరించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ తరపున వీరేశం, కాంగ్రెస్ తరపున మహేందర్ గౌడ్ ,సీపీఐ తరపున లింగం,బీజేపీ తరుపున రమేష్ మరియు ఎంపీఓ ఎ.కిషన్,సూపర్డెంట్ ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**–భువనగిరి మండలంలోని బొల్లెపల్లి తదనంతరం తాజ్ పూర్ మరియు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: సెప్టెంబర్ 09(నిజం చెపుతాం)
మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామాల ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నాయకత్వంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు భువనగిరి మండల కో కన్వీనర్ కొయ్యడ లక్ష్మయ్య ఆధ్వర్యంలో తాజ్ పూర్ కుమ్మర సంఘం గ్రామ కమిటీని తాజ్ పూర్ గ్రామ కులస్తుల మరియు మన కుమ్మర మాజీ సర్పంచ్ లు బొమ్మరపు సురేష్ మరియు బొమ్మారపు బాలరాజు గార్ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు:బొమ్మరపు బాలరాజ్,ప్రధాన కార్యదర్శి:బొమ్మారపు కొండల్,కోశాధికారి:బొమ్మరపు ప్రవీణ్,యువజన విభాగం:బొమ్మరపు గణేష్,భాను ప్రసాద్ రాజకీయ విభాగం నుండి బొమ్మరపు సురేష్ మరియు బొమ్మరపు బాలరాజు కార్యవర్గ సభ్యులు:బొమ్మరపు గురుమూర్తి బొమ్మారపు బాలరాజ్ బొమ్మారపు శ్రీశైలం బొమ్మరపు ఉమేష్ బొమ్మరపు సురేష్ బొమ్మారపు బాబు బొమ్మలకు వెంకటేష్ బొమ్మారపు నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాజ్ పూర్ గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ముఖ్య అతిధులు ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కుమ్మరులను చైతన్య పరచడమే మా లక్ష్యం అని,కుమ్మర కులంలో పుట్టిన ప్రతి ఒక్కరు కులానికి సమయం ఇవ్వాలని అన్నారు. తదనంతరం బోల్లేపల్లి కుమ్మరి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు నానంచర్ల బిక్షపతి రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్,గౌరవ అధ్యక్షులు గుమ్మిడేల్లి స్వామి ఉపాధ్యక్షులు గుమ్మిడేల్లి భాస్కర్ ప్రధాన కార్యదర్శి నానం చర్ల బాలయ్య,కోశాధికారి నానం చర్ల బాలకృష్ణ కార్యవర్గ సభ్యులు రామచందర్, శ్రీనివాస్,రమేష్,లింగస్వామి,నరసింహ,బాలరాజు, కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తదనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఓరుగంటి గోపాల్ మరియు ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు మోత్కూరు మండల కన్వీనర్ మారుపాకల బిక్షపతి కో కన్వీనర్ నరుకుడు బిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొండగడప కుమ్మర సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా చేతరాశి నవీన్,ప్రధాన కార్యదర్శి చేతరాశి మల్లేష్,కోశాధికారి చేతరాశి మల్లయ్య కార్యవర్గ సభ్యులు చేతరాశి చిన్న సత్తయ్య,చేతరాశి పెద్ద సత్తయ్య,చేతరాశి బిక్షమయ్య,చేతరాశి యాదయ్య,చేతరాశి నరసయ్య,చేతరాశి సోమయ్య చేతరాశి కృష్ణ చేతరాశి హరికృష్ణ చేతరాశి శ్రీనాథ్ చేతరాశి వెంకటమ్మ చేతరాశి నిర్మల చేతరాశి పూలమ్మ,చేతరాశి ఉపేంద్రలను కొండగడప గ్రామ కుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు మారుపాకల వెంకటేష్ పాల్గొన్నారు

# కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి




మునుగోడు సెప్టెంబర్ 08 (నిజం న్యూస్): తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మునుగోడు మండల తాహసిల్దార్ కార్యాలయంముందు ధర్నా నిర్వహించడం జరిగింది తాహసిల్దారుకి మెమోరండం ఇవ్వడం జరిగినది. ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానీ మియా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలు ఇచ్చిన హామీల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని 2 లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలని పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనిని విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు,సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీల బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులను మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు 2016నుండి4016, 4016 నుండి 6016వేలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని మహిళలకు గృహలక్ష్మి పథకం అమలు జరిపి నెలకు 2500 ఇవ్వాలని పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలివాలి బీ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని స్థలాలిచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని వ్యవసాయ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షలబీమా వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షకార్యదర్శి ఉప్పునూతలరమేష్, కాయిత వెంకన్న, మాజీ జెడ్పిటిసి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురికి చలపతి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులుగోస్కొండ మారయ్య, నాయకులు ఈదుల కంటి కైలాస్, సింగం యాదయ్య, బొజ్జలక్ష్మి, పందుల ముత్యాలు, పందుల ధనమ్మ, మేడి దుర్గమ్మ, ఏర్పుల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

# వనపర్తి లో రికార్డు స్థాయిలో గణపతి లడ్డూ వేలం



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 08 (నిజం చెపుతాం)

వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజభవనం ముఖ ద్వారం (ప్రభుత్వ పాలిటెక్ కళాశాల) ముందు కొలువుదిరిన వినాయకుడి లడ్డూ వేలంలో రికార్డు స్థాయి ధర పలికింది. సమాధాన్ అనే వ్యక్తి ఏకంగా రూ.8,00,116/- కు కైవసం చేసుకున్నారు. వనపర్తి జిల్లా గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొల్లంపల్లి నగేష్ ఆధ్వర్యంలో సమాధాన్ దంపతులకుకి సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గట్టు వెంకన్న , కమతం చెన్నయ్య , ఆర్.బి రవి సాగర్ , వెంకటేష్ ,ఉప్పల భాస్కర్ , బాల ప్రతాప్ , రామ్ , నరేష్ , శ్రీకాంత్ , సంగకర , శరత్ , శివ పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన పోలీసు పెట్రోల్ బంక్ ప్రారంభం

**–తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐజిపి,ఎం,రమేష్ రెడ్డి ఐపిఎస్ ,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

**–1కోటి,50లక్షలు, రూపాయలతో పెట్రోల్ బంక్ నిర్మాణం**



వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల ప్రక్కన తెలంగాణ పోలీసు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పోలీసు పెట్రోల్ బంక్ ను సోమవారం రోజు తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇజీపి, శ్రీ రమేష్ రెడ్డి ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్, గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజిపి రమేష్ ఐపీఎస్, మాట్లాడుతూ...వనపర్తి, కొత్తకోట, హైదరాబాద్ రోడ్డు మార్గాలలో వాహనదారులకు మరింత నాణ్యంమైన పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను అందించేందుకుగాను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పోలీసు పెట్రోల్ బంక్ ను నిర్మించామని పోలీసుశాఖ తరుపున ఏర్పాటు చేస్తున్న ఫిల్లింగ్ స్టేషన్లలో నాణ్యమైన పెట్రోల్, డిజిల్‌ను వాహనదారులు అందించడం ద్వారా ప్రజలకు పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్లపై నమ్మకం పెరిగిందని. దీనిలో భాగంగానే వనపర్తిలో నూతనంగా ఫిల్లింగ్ ఏర్పాటు చేశామని ప్రజలందరూ కూడా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోలీసు సంక్షేమ విభాగం పెట్రోల్ బంక్ శంకుస్థాపనకు మరియు ప్రారంభోత్సవానికి ఉత్సాహంగా రెండింటిలోనూ కూడా ఎమ్మెల్యే మరియు కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని భూమిని అందజేసి అత్యంత తక్కువ సమయంలో వేగవంతంగా నాలుగు నెలల్లో రికార్డు స్థాయిలో నిర్మాణం పూర్తిచేయడానికి సహకరించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఐఏఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్, వనపర్తి శాసనసభ్యులు శ్రీ తూడి మెగారెడ్డి , ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్ సిసిఎస్ సీఐ, రవిపాల్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఐ ఓ సి ఎల్, డివిజనల్ హెడ్, సుదీప్తో మిత్ర, సినియర్ మేనేజర్, కె సెరణ్య, చీఫ్ మేనేజర్, అమర్ శ్రీనివాసు, మహబూబ్ నగర్ మేనేజర్, శ్రీకాంత్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 08 (నిజం చెపుతాం)
సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని డాక్టర్. సి.వి రామన్ టాలెంట్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎల్ ఎస్ ఏ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్, స్కూల్ అడ్వైజర్ సత్తార్, ప్రిన్సిపల్ షబానా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం



ఆలేరు సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
గత 28 సంవత్సరాలుగా నిరంతర కృషి,అచంచల పట్టుదలతో ప్రగతి విద్యా మందిర్ స్కూల్ ను విజయవంతంగా నడిపి,విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసిన స్కూల్ ప్రిన్సిపాల్ కరెస్పాండెంట్ కాయితీ ప్రభాకర్ రెడ్డి దంపతులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనని స్వచ్ఛంద సేవా సంస్థ (జే.ఎస్.ఎస్) ఆలేరు సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారికి చిరు జ్ఞాపికను అందించారు.సంస్థ అధ్యక్షుడు పేరపు ఆనంద్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన విద్యా కోవిదుడు ప్రభాకర్ రెడ్డి సేవలు విశేషమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మైదం భాస్కర్,కన్వీనర్ కమలాకర్,కార్యదర్శి మద్దూరి శ్రీకాంత్,సభ్యులు జూకంటి సంపత్,జూకంటి కృష్ణ,జూకంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన సమస్యలు పరిష్కరించాలి



వలిగొండ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండలంలో ప్రధాన సమస్యలు పరిష్కరించాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగినది. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వరికి ఎకరాకి 30 వేల రూపాయలు ఇవ్వాలని, పత్తికి ఎకరాకి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు చెదిరిపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయాలని, గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో చాలా సమస్యలు పేరుకుపోయాయని, ప్రధానంగా వీధిలైట్లు, శానిటైజర్, సమస్యలను పరిష్కరించాలని గత 15 రోజుల నుండి యూరియా దొరకక రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫెర్టిలైజర్ దుకాణాల ముందు సొసైటీ ముందు రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నారన్నారు. వెంటనే సొసైటీల ద్వారా యూరియ సరఫరా చేయాలని స్థానిక తహసిల్దార్ జి. దశరథ కు మెమోరండం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, మండల పార్టీ కార్యదర్శి సలిగంజి వీరస్వామి, రైతు సంఘం నాయకులు ఎలగందుల అంజయ్య, జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్, బాలగోని సత్యనారాయణ, నరిగే యాదయ్య, కట్ల యాదగిరి, పులిపలుపుల మల్లేశం, బత్తుల బిక్షపతి, చేగురి పాపయ్య, కోయగూర రాములు, పోశబోయిన బొందయ్య, పూడూరి అశోక్, వడ్డేపల్లి లక్ష్మమ్మ, గుండెగాని అంజయ్య, మాద సోమయ్య, మెట్టు లక్ష్మీనారాయణ, అంతటి రాము, బాలగోని రాజు, చంద్రగిరి చంద్రయ్య, అయిలి వెంకటేశం, పాలకూర రఘుపతి, ఏనుగుల రాములు, బుంగ చక్రం, బీసు లచ్చయ్య, రాపోలు పవన్ కుమార్, కామెల్ల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి సమస్త పై దుష్ప్రచారాలను సహించేది లేదు




నకిరేకల్ సెప్టెంబర్ 9 ( నిజం చెపుతాం )రెండు తెలుగు రాష్ట్రాల్లో మా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను, బాధితుల తరపున న్యాయం కోసం పోరాటాన్ని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు మా సంస్థకు వ్యతిరేకంగా ఎలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచురిస్తే మేము సహించము అని జాతీయ మానవ హక్కులమండలి(ఎన్.జి.ఓ)తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం.డి.సాదిక్ పాషా అన్నారు.సోమవారం సంస్థ సభ్యులతో కలిసి నకిరేకల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాల్లో వెయ్యి మంది సభ్యులతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బాధితుల తరపున నిలుస్తున్నామని అన్నారు. మా సంస్థ గురించి తప్పుడు సమాచారంతో కొంతమంది కోర్టులకు వెళ్లినప్పుడు, ఏపీ, ముంబై హైకోర్టులు ఆ ఫైల్‌ను అంగీకరించలేదని ఆయన అన్నారు. గత 9 నెలలుగా పోలీసులకు, రిజిస్ట్రార్ విభాగానికి ఫిర్యాదులు చేయడంతో సహా మా సంస్థపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నప్పటికీ, జగిత్యాల టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, మా సంస్థ యొక్క అన్ని పత్రాలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొంటూ లేఖ ద్వారా క్లీన్ చిట్ ఇచ్చారని తప్పుడు ఫిర్యాదుదారులకు తెలియకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ట్రస్ట్ చట్టం పరిధిలోకి సేవా సంస్థలు రావని ముంబై హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ట్రస్ట్ నిబంధనల ప్రకారం అన్ని రకాల పత్రాలు ఉన్న మా సంస్థ చట్టబద్ధతను ప్రశ్నించడం సముచితం కాదని ఆయన అన్నారు. మేము ప్రజల మధ్య ఉండి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, అన్యాయానికి గురైన వారి పక్షాన నిలబడి, మా సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్నప్పటికీ, కొంతమంది అమాయకులు మాపై ఆరోపణలు చేయడం వారి విచక్షణకే వదిలేస్తున్నామని కుండలం స్పష్టం చేశారు. వారు నడుపుతున్న సంస్థపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు పెడుతున్న విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని, మాపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న వారు మాపై కేసు నమోదు చేస్తున్నారని మర్చిపోతున్నారని ఆయన అన్నారు. ప్రజలతో ఆదరణ పొందిన మా సంస్థ భవిష్యత్తులో చేసే ఏవైనా వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మేము చట్టబద్ధమైన వారమని ప్రకటిస్తున్నామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో ఎన్.హెచ్ ఆర్.సి(ఎన్.జి.ఓ)రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం.డి.సాదిక్ పాషా, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎస్.కె, మోదిన్ పాషా,ప్రధాన కార్యదర్శి రావిరా జగన్, మహిళా విభాగం సభ్యులు కామ రోజా పుష్ప, తలారి భాగ్యమ్మ, కొమ్మన బోయిన రమణ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను నివారించాలి




తుర్కపల్లి ,సెప్టెంబర్ 08(నిజం చెపుతాం) :
ఖయూరియా కొరతను నివారించి తక్షణమే పంటలకు సరిపడా యూరియాను అందించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం తుర్కుఖపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలం పంటలకు అవసరమయ్యే వివిధ రకాల ఎరువులను అవసరాన్ని బట్టి ముందే తెప్పించి ఎందుకు నిలువ చేసుకోలేదని అన్నారు. తుర్కపల్లి మండలంలో అధికారిక లెక్కల ప్రకారం 280 మెట్రిక్ టన్నులు యూరియా అవసరము ఉండగా ఇప్పటికీ కేవలం 200 మెట్రిక్ టన్నులే వచ్చిందని అన్నారు. యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది నరసింహ, తుటి వెంకటేశం, తలారి మాతయ్య, ఆవుల కలమ్మ, భూక్యలక్ష్మి, రైతులు బాత్యా నాయక్, లక్ష్మయ్య, జహంగీర్, రేణుక,మల్లయ్య ,సంతోష ,ఎల్లమ్మ,బిచ్చ నాయక్ పాల్గొన్నారు.

# ఎంపీడీఓ పై చర్యలు తీసుకోవాలి

**–సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి**



వలిగొండ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం జరిగిన రాజకీయ పార్టీల నాయకులతో ఓటర్ ముసాయిదా సమావేశానికి సిపిఐ పార్టీని ఆహ్వానించలేదని సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కూడా ఆహ్వానించలేదన్నారు. ఈ విషయంపై స్థానిక ఎంపీడీవో పై ఉన్నత అధికారులు, ఎలక్షన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలి



**–జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 08 (నిజం చెపుతాం)
ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 05 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు.
దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ గారు చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 05 ఫిర్యాదుల్లో-02,భూతగాదాల ఫిర్యాదులు 03, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



జగిత్యాల సెప్టెంబరు 9 (నిజం చెపుతాం).

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 29 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ ఎదుట ధర్నా



**–భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లని డ్రైనేజీ వ్యవస్థల్ని వెంటనే పునరుద్ధించండి**

**–సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో పిర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారీ వర్షాలకు అన్ని డివిజన్లో దెబ్బతిన్న రోడ్లను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్ హెూళ్లను వెంటనే మరమ్మతులు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. అలాగే ప్రధాన రోడ్ల పై ఉన్న ఐమాక్స్ లైట్లు కొన్నిచోట్ల పనిచేయడం లేదని కొన్ని కాలనీలో గుంతలలో నీళ్లు నిలవడం వల్ల దోమల వల్ల ప్రజలు అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉంది కావున వెంటనే ఎక్కడెక్కడ అయితే గుంతలలో నీరు నిలిచాయో వాటిని తొలగించాలని భగత్ సింగ్ నగర్ కాలనీలో త్రాగునీరు సక్రమంగా రావడం లేదని వెంటనే కాలనీవాసులకు త్రాగునీరు క్రమం తప్పకుండా నీళ్లు వదలాలని భగత్ సింగ్ నగర్ కాలనీలో స్ట్రీట్ లైట్ సరిగ్గా లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని భగత్ సింగ్ నగర్ కాలనీలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి జే లక్ష్మి, మేడిపల్లి మండల సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి, జి నాగరాజు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బీసీ సంఘం జిల్లా నాయకులు బాపురాజు, కె.ప్రమీల, బి కే యం యు మండల కార్యదర్శి అధ్యక్షులు కే మహాలక్ష్మి, బి ఐలయ్య మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, ఆండాలు, బొందయ్య, జ్యోతి, రమాతార, నర్సమ్మ, భారతి, మణెమ్మ, రాజమ్మ, నర్సమ్మ, లక్ష్మమ్మ, సరిత, సత్తమ్మ, వెంకటమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కాలనీలో స్వల్ప అగ్ని ప్రమాదం

**–బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తుంగతుర్తి రవి**

**–ఆర్.వి ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యం అందజేత**

**–భగత్ సింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో ప్రమాదవశాత్తు ఒక గుడిసెలో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది.దీంతో గుడిసెలో ఉన్న కొన్ని నిత్యవసర సరుకులు పాక్షికంగా కాలిపోయాయి.విషయం తెలుసుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తక్షణసాయంగా బాధ్యత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని తుంగతుర్తి రవి అందించి తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ దేవుడి పూజలో వెలిగించిన దీపం కారణంగా మంటలు వ్యాపించాయని చుట్టుపక్కల వాళ్ళ గమనించి మంటలు ఆర్పడంతో బారీ ప్రమాదం తప్పిందని ఆయన అన్నారు. అదేవిధంగా కాలనీలో మంచినీటి సమస్య,డ్రైనేజీ వ్యవస్థసరిగ్గా లేకపోవడం,వీధి దీపాలు లేకపోవడం, కరెంటు వైర్లపై చెట్టుకొమ్మలు పడడం తదితర సమస్యలను గమనించిన తుంగతుర్తి రవి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి భగత్ సింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం డి మజార్,బగ్రె నాగరాజు,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పాలకుల తీరు మారలేదు



**–వృత్తులు వికలాంగులకు వితంతు మహిళలకు ఆసరా పెన్షన్ల మంజూరులో జాప్యం**

**–కలెక్టరేట్ ముట్టడించిన ఎమ్మార్పీఎస్ కు సంఘీభావం తెలిపిన ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

ప్రభుత్వాలు పాలకులు మారిన అర్హులైన వృద్ధులు వికలాంగులు వితంతు మహిళలకు ఇస్తామన్నా ఆసరా పెన్షన్ లో మంజూరు చేయకపోవడం ప్రభుత్వాల కుటిల నీతికి నిదర్శనం అని విమర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డిసోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని అంశంపై మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఈ వర్గాల ప్రజలు కేవలం ఓట్లు వేసే మరబొమ్మలుగా పరిగణిస్తున్న గత బారాస ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వారికి మొండి చేయు చూపడం భావ్యం కాదు అని ఇప్పటికైనా వెంటనే వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెన్షన్ ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

# అల్లు కనక రత్నమ్మ దశదినకర్మలో పాల్గొని పరామర్శించిన గడ్డం రవికుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 ( నిజం చెపుతాం)
జూబ్లీహిల్స్ జెఆర్ సి లో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి, దివంగత మహానటుడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నమ్మ దశదిన కర్మ లో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను తెలంగాణ రాష్ట్ర యువ కాపు నాడు అధ్యక్షుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అల్లు కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె కుటుంబానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మడాపురం రాజు గౌడ్ అల్లు అర్జున్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లు కనక రత్నమ్మకు ఘనంగా నివాళులర్పించారు.



# నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 08(నిజం చెపుతాం)
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని అనురాధ హాస్పిటల్ పక్కన శ్రీ సంగమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ నూతన(శ్రీ వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్) స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి మాజీ శాసనసభ్యులు గారి ఆశీస్సులతో పున: ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు వారితోపాటు పట్లోళ్ల లోకేష్ రెడ్డి యువ నాయకులు,వరుణ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వీరభద్ర ఫిల్లింగ్ స్టేషన్ మేనేజ్మెంట్, తదితర ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు 2025

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 ( నిజం చెపుతాం)
సోమవారం రోజు ప్రభుత్వ గ్రౌండ్ ఉన్నత పాఠశాల నారాయణపేటలో నారాయణపేట మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు2025 కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బాలాజీ అధ్యక్షతన మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయులు వెన్నెముక లాంటి వ వారిని ప్రతి విద్యార్థి గమ్యము చేరుకునేందుకు టీచర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనది అన్ని రంగాల్లో తయారు చేసేది ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వ్యవస్థను నిర్ణయించే అధికారం ఉపాధ్యాయుల చేతులు ఉంటుందన్నారు తెలియజేశారు ఉపాధ్యాయుల కేలం విద్యార్థులకు మాత్రమే కాకుండా తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు
నారాయణపేట మండల స్థాయిలో 13 మంది ఉపాధ్యాయులకు శాలువా మెమొంటో సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సత్యనారాయణ సింగ్ పిహెచ్పి ప్రధానోపాధ్యాయులు శశికుమార్ ప్రభుత్వం గ్రౌండ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తు రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్లంపల్లి ప్రధానోపాధ్యాయురాలు అరుణ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటకొండ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సునీత మరియు కంప్యూటర్ ఆపరేటర్ నారాయణ రఘువీర్ విశ్వనాథ్ రెడ్డి మరియు కరిష్మా సూరిబాబు వివిధ పాఠశాలకు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# పీసీసీ చీఫ్‌ను కలిసిన ఎంపీ ఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి ఏడాది అయింది. ఈ సందర్భంగా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు మందుముల పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ గా మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి మర్యాద పూర్వంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ ,బూపతి రెడ్డి పుష్పగుజ్జాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# దయ్యాలున్నాయా ప్రొఫెసర్ జైహింద్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

శ్రీ ప్రణయ ఆర్ట్ ఫిలిమ్స్ ఎస్ విజయ మనోహరరావు సమర్పణలో జైహింద్ పిక్చర్స్ ఆధ్వర్యంలో కంకణాల శ్రీనివాసరెడ్డి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నటుడు పంజాల జైహింద్ గౌడ్ హీరోగా రెండవ సినిమా దెయ్యాలున్నాయా ఈ నెల 9న బీబీనగర్ లోని రాఘవేంద్ర థియేటర్లో రిలీజ్ కానున్న సందర్భంగా బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా వచ్చి ఈ సినిమాని వీక్షించనున్నారు ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత నటుడు నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు జైహింద్ గౌడ్ మాట్లాడుతూ ఈ సినిమాలో ప్రొఫెసర్ జైహింద్ గా రెండో సినిమాలోని నటించిన నాకు ఆనందంగా ఉందని దర్శకుడు కంకణాల శ్రీనివాసరెడ్డి చాకచక్యంతో పనిచేశాడని ఈ సినిమాకి మాటలు తులసి శ్రీనివాసరావు సంగీతం లక్ష్మణ సాయి నిర్మాతలు వడ్డేపల్లి రేవంత్ బాబా తులసి శ్రీనాథ్ రావు పంజల శమంత నిర్మాతలుగా ఈ సినిమాను అనుకున్న టైంలో నిర్మించి ప్రజల ముందుకు తీసుకు వస్తున్నందుకు ఆనందంగా ఉందని ఈ సినిమాను విజయవంతం చేసే బాధ్యత మన అందరిని అన్నారు

# పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం వెంటనే చెల్లించాలి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 08 (నిజం చెపుతాం)
మనూర్ మండలం తోర్నాల్ గ్రామంలో సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా సుమారు 400 ఎకరాల పంటలు నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి వెంటనే పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన జనార్దన్ రెడ్డి అనే రైతు పంట పొలానికి వెళ్లి నష్టపోయిన పంట పొలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మాజీ సర్పంచ్ శివలింగప్ప, మాజీ ఉపసర్పంచ్ మోసిన్, దత్త రెడ్డి పటేల్, కాశీనాథ్, గుండ్రెడ్డి, మథిన్, డాక్టర్ బాబు, రాహుల్, శ్రీపాల్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

# పీసీసీ చీఫ్‌ను కలిసిన ఎంపీ ఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ సెప్టెంబర్ 8 (నిజం చెపుతాం)

తెలంగాణ పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి ఏడాది అయింది. ఈ సందర్భంగా ఉప్పల్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు మందుముల పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ గా
మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి మర్యాద పూర్వంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్‌యాదవ్ ,బూపతి రెడ్డి పుష్పగుజ్జాలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు.